
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం


సంచలన సాయంకాలం దినపత్రిక

ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 313 | శనివారం 20 సెప్టెంబర్ 2025 | పేజీలు : 4 | వెల : 3/-




## రాయలసీమకు నీళ్లిచ్చి..

# రతనాల సీమగా మారుస్తాం



### వేరుశనగ వేస్తే ఒకప్పుడు ఖర్చు కూడా రాని పరిస్థితి

### ప్రస్తుతం పుష్కలంగా పంటలు పండుతున్నాయ్

### ఏపీలో 1.06 కోట్ల ఎకరాలకు నీటిని అందిస్తున్నాం

### కూటమి అధికారంలోకి వచ్చాక రూ. 12 వేల కోట్లు ఖర్చు చేశాం

### నీటి సమర్ధ నిర్వహణ అంశంపై అసెంబ్లీలో జరిగిన చర్చలో సీఎం చంద్రబాబు

**(అంకుశం ప్రతినిధి, అమరావతి, సెప్టెంబర్ 19):**

రాయలసీమ ప్రాంతంలో వేరు శనగ విత్తనాలు వేస్తే ఖర్చు కూడా రాని పరిస్థితి ఉండేది. నష్ట పోయిన రైతులకు ఇన్ పుట్ సబ్సిడీ ఇచ్చి ఆదుకున్నాం. ఇప్పుడు ప్రాజెక్టుల ద్వారా నీళ్లు ఇవ్వడంతో సస్యశ్యామలంగా తయారవుతోంది. పొదుపు చేసిన నీటిని శ్రీశైలం నుంచి రాయలసీమ ప్రాంతానికి తరలించి నీరిచ్చాం అని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. నీటి సమర్ధ నిర్వహణ అంశంపై శుక్రారం అసెంబ్లీలో జరిగిన చర్చలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ఉమ్మడి రాష్ట్రంలో పాలమూరు, నల్గొండ జిల్లాల్లోనూ తీవ్రమైన నీటి కొరత ఉండేది. శ్రీశైలం లెఫ్ట్ మెయిన్ కెనాల్ ద్వారా ఎత్తిపోతల ఏర్పాటు చేసి నీళ్లు ఇచ్చాం. హంద్రీ నీవా ద్వారా కుప్పం వరకు నీటిని తీసుకెళ్లాం. దేశంలో నదుల అనుసంధానం చేస్తే అందరికీ ప్రయోజనం కలుగుతుందని చెబితే సురేశ్ ప్రభు నేతత్వంలో టాస్క్ ఫోర్సు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం రాష్ట్రాల్లో ఇంట్రా లింకింగ్ ఆఫ్ రివర్స్ చేపడతారు... ఆ తర్వాత గంగా కావేరిని అనుసంధానించే ప్రక్రియ చేపడతారు. అందుకే దేశంలో తొలిసారిగా నదుల అనుసంధానాన్ని చేపట్టిన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. ఏపీలో 1.06 కోట్ల ఎకరాలకు నీటిని అందిస్తున్నాం. కూటమి అధికారంలోకి వచ్చాక రూ. 12 వేల కోట్లు ఖర్చు పెట్టాం. మొత్తం ఐదేళ్లలో రూ. 60 వేల కోట్లను జలవనరుల శాఖకు ఖర్చు చేస్తాం. 94 శాతం రిజర్వాయర్లలో నీళ్లు నింపిన జలవనరుల శాఖకు అభినందనలు. 1040 టీఎంసీల నీళ్లు ప్రస్తుతం నిల్వ ఉన్నాయి. తుంగభద్ర లాంటి ప్రాజెక్టుల్లో గేట్లు కొట్టుకు పోయాయి. వాటర్ యూజర్స్ కమిటీలకు కూడా కూటమి అధికారంలోకి వచ్చాకే ఎన్నికలు నిర్వహించి ప్రతినిధుల్ని నియమించాం. రాష్ట్రంలో భూగర్భ జలాలను కూడా పెంచడానికి చర్యలు చేపట్టాం. ఈసారి 2.1 శాతం వర్షపాతం తక్కువగా పడింది. గతంతో పోలిస్తే 1.5 మీటర్ల మేర భూగర్భ జలాలు పెరిగాయి. ప్రస్తుతం 8.43 మీటర్ల మేర భూగర్భజలాలు ఉన్నాయి. 697 టీఎంసీల నీరు ప్రస్తుతం అందుబాటులో ఉన్నాయి. గత ఏడాదితో పోలిస్తే నిల్వలు పెరిగాయి. భూమినే జలాశయంగా మార్చుకోవాలి. సమర్ధ నీటి నిర్వహణ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న చెరువులను నింపడం, భూగర్భజలాలను - మిగతా 2లో

## మంత్రి నారా లోకేష్‌కు విజయవాడ ఉత్సవ్ ఆహ్వానం

### ఆహ్వాన పత్రిక అందించిన ఎంపీ కేశినేని శివనాథ్, ముత్తవరపు మురళీ కృష్ణ

**అంకుశం ప్రతినిధిఅమరావతి : సెప్టెంబర్ 19**

రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ను హోమ్ మినిస్టర్ వంగలపూడి అనిత తో కలిసి విజయవాడ ఉత్సవ్ కమిటీ సభ్యులు ఎంపీ కేశినేని శివనాథ్, ముత్తవరపు మురళీ కృష్ణ శుక్రవారం అసెంబ్లీ లోని ఆయన ఛాంబర్ లో కలిశారు. విజయవాడలో ఎంతో ప్రతిష్టాత్మకంగా భారీ స్థాయిలో నిర్వహించనున్న విజయవాడ ఉత్సవ్ కు ఆహ్వానం పలుకుతూ ఎంపీ కేశినేని శివనాథ్ ఆహ్వాన పత్రిక అందజేశారు. సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 2 వరకు జరిగే విజయవాడ ఉత్సవ్ కార్యక్రమాలు విజయవాడ దసరా ఉత్సవాలకు మరింత శోభను తెచ్చిపెడతాయన్నారు. విజయవాడ కళలు, సాంస్కృతిక వైభవంగా చాటే విధంగా విజయవాడ ఉత్సవ్ నిర్వహిస్తున్నట్లు మంత్రి నారా లోకేష్ కి ఎంపీ కేశినేని శివనాథ్ వివరించారు. విజయవాడ ఉత్సవ్ కు తప్పనిసరిగా హాజరవుతానని ఉత్సవ్ కమిటీ సభ్యులకు మంత్రి నారా లోకేష్ తెలిపారు.



## జగన్‌కు నమ్మినబంటు..

## ఆలూరు సాంబశివారెడ్డికి

# కీలక పదవి

### పార్టీ ప్రక్షాళనకు వైయస్ జగన్ అడుగులు

### ఎన్నికల్లోపార్టీ కోసం పనిచేసిన వారికి ప్రాధాన్యత

### వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యక్రమాల పర్యవేక్షణ రాష్ట్ర ఇన్‌చార్జిగా నియామకం

### యువతకు ప్రాధాన్యత ఇవ్వడంపై సర్వత్రా హర్షం



**అంకుశం ప్రతినిధి, అమరావతి, సెప్టెంబర్ 19):**

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పార్టీని సమూలంగా మార్పులు చేయడానికి శ్రీకారం చుట్టారు పార్టీ బలోపేతం చేయడానికి అనేక చర్యలు తీసుకుంటున్నారు పార్టీలో ముందు నుంచి ఉంటూ పార్టీ కార్యక్రమాలకు అండగా ఉంటూ పార్టీ అభివృద్ధి ద్యేయంగా పనిచేస్తున్న వారికి సముచిత స్థానాలు ఇస్తూ పార్టీపై కార్యకర్తల్లో నాయకుల్లో నమ్మకం కలిగించే చర్యలు తీసుకుంటున్నారు అనంతపురం జిల్లాలో గత ఎన్నికల్లో పార్టీ పూర్తిగా తుడిచిపెట్టుకుపోయింది 14 స్థానాలకు 14 స్థానాలు తెలుగుదేశం పార్టీ గెలవడంతో అనంతపురం జిల్లాలో పార్టీపై ప్రత్యేక దృష్టి పెట్టారు అనంతపురం జిల్లాలో సమర్ధులైన నాయకులను గుర్తించి వారి సేవలను రాష్ట్రస్థాయిలో ఉపయోగించుకునే - మిగతా 2లో

## 13 బిల్లుల అంశాలకు కేబినెట్‌లో ఆమోదం



**(అంకుశం ప్రతినిధి, అమరావతి, సెప్టెంబర్ 19):**

అసెంబ్లీలోని ముఖ్యమంత్రి ఛాంబర్‌లో శుక్రవారం నిర్వహించిన మంత్రివర్గ సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకున్నారు. అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్న దాదాపు 13 బిల్లుల అంశాలకు ఆమోదం లభించింది. నాలా ఫీజు రద్దుకు సంబంధించి మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్‌లోని వివిధ చట్టాలను సవరిస్తూ క్యాబినెట్ భేటీలో నిర్ణయం తీసుకున్నారు. వైఎస్సార్ తాడిగడప మున్సిపాలిటీని తాడిగడప మున్సిపాలిటీగా సవరణకు ఆమోదం తెలిపారు. ఓటర్ల జాబితా తయారీకి మరో మూడు తేదీలను ఖరారు చేసే ప్రతిపాదనకు మంత్రిమండలి ఆమోదం లభించింది. రాజధాని అమరావతి పరిధిలో గతంలో 343 ఎకరాలకు సంబంధించి ఇచ్చిన భూ సేకరణ నోటిఫికేషన్ వెనక్కి తీసుకునేందుకు క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

## ప్లాస్టిక్ నిషేధిస్తాం

### రాష్ట్రవ్యాప్తంగా ప్రజల్లో అవగాహన కల్పిస్తాం

### శాసనసభలో డిప్యూటీ సీఎం పవన్



**(అంకుశం ప్రతినిధి, అమరావతి, సెప్టెంబర్ 19)**

రాష్ట్రంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌పై నిషేధం ఉందని.. క్షేత్రస్థాయిలో అది సరిగా అమలు జరగడం లేదని ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌అన్నారు. ప్లాస్టిక్ నిషేధంపై గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి ప్రశ్నకు పవన్ సమాధానం ఇచ్చారు. ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్ వల్ల పర్యావరణానికి చాలా నష్టం జరుగుతోంది. అసెంబ్లీలో కూడా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం అమలు జరగడం లేదు. ఫ్లెక్సీలను కూడా నిషేధించాలి. కానీ.. చాలా మంది ఉపాధి కోల్పోతారని ఆలోచిస్తున్నాం. బయోడీగ్రేడబుల్ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని సూచిస్తున్నాం. ప్లాస్టిక్ నిషేధంపై రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు అవగాహన కల్పిస్తాం. అసెంబ్లీలో ఈ అంశంపై పూర్తిస్థాయి చర్చ జరగాలి. ఉప్పలపాడు పక్షుల కేంద్రం విషయంలో చర్యలు తీసుకుంటాం. గత ప్రభుత్వం కాలుష్య - మిగతా 2లో

# తిరుమల లో బ్రహ్మోత్సవాలకు సూక్ష్మ-క్షేత్రస్థాయిలో ప్రణాళికలు

**– భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి**
**– టీటీడీ ఈవోఅనిల్ కుమార్ సింఘాల్**

**అంకుశం ప్రతినిధి తిరుమల సెప్టెంబర్ 19:** తిరుమల పవిత్రత కాపాడటమే కాకుండా సాధారణ భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం కల్పించడం ముఖ్య లక్ష్యంగా పని చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు శ్రీవారి బ్రహ్మోత్సవాలకు సూక్ష్మ, క్షేత్రస్థాయి ప్రణాళికలు రూపొందించి భక్తులకు ఇబ్బంది తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని టీటీడీ ఈవో అనిల్‌కుమార్ సింఘాల్ తెలిపారు. తిరుమల అన్నమయ్య భవన్ లో ఆయన టీటీడీ అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరితో కలిసి శుక్రవారం జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, టీటీడీ వివిధ విభాగాధిపతులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ బ్రహ్మోత్సవ ఏర్పాట్లను వివరించారు.

**సమావేశంలోని ముఖ్యాంశాలు:**

2025 సాలకట్ల బ్రహ్మోత్సవాల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి. జిల్లా పాలన, పోలీసులతో కలిసి సూక్ష్మ- క్షేత్రస్థాయి ప్రణాళికలు. భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చినప్పటికీ ఎటువంటి ఇబ్బంది లేకుండా పాల్గొనగలిగేలా సమన్వయంతో ఏర్పాట్లు.- ఇప్పటికే కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, ఆభరణాల శుభ్రత, వాహనాల ట్రయల్ రన్ పూర్తి.- ఉదయం 8 నుండి 10 గంటల వరకు, రాత్రి 7 నుండి 9 గంటల వరకు వాహన సేవలు. సాయంత్రం 6.30 గంటల నుండి రాత్రి 12 గంటల వరకు గరుడసేవ. ధ్వజారోహణం రోజు (సెప్టెంబర్ 24) రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు పట్టువస్త్రాలు సమర్పణ. సెప్టెంబర్ 25న పిఏసి-5ను ప్రారంభం.- సివిల్ ఇంజినీరింగ్ పనులకు





రూ.9.50 కోట్లు, విద్యుద్దీపాలంకరణకు రూ.5.50 కోట్లు కేటాయింపు. దాతల విరాళాల ద్వారా రూ.3.50 కోట్లతో పుష్పాలంకరణ. పుష్పాలంకరణకు 60 టన్నుల పుష్పాలు వినియోగం.- బ్రహ్మోత్సవ రోజుల్లో సిఫార్సు లేఖల ద్వారా గదుల కేటాయింపులు రద్దు. ఈ సమయంలో 3500 గదులు ఆఫ్‌లైన్‌లో సాధారణ భక్తులకు మాత్రమే కేటాయింపు.

భక్తులు వాహన సేవలు, సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షించేందుకు ఈ ఏడాది 36 ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు.

1.16 లక్షల ప్రత్యేక దర్శన టికెట్లు, రోజూ 25 వేల %వాణ% టోకెన్లు (గరుడసేవ మినహా) విడుదల. అన్ని ప్రివిలేజ్ దర్శనాలు రద్దు. వీఐపీ బ్రేక్ దర్శనం స్వయంగా విచ్చేసే ప్రోటోకాల్ ప్రముఖులకే పరిమితం.- రోజూ 8 లక్షల లడ్డూలు బఫర్ స్టాక్.- 20 హెల్ప్ డెస్కులు ఏర్పాటు. ప్రతి గ్యాలరీలో భక్తుల అభిప్రాయాలను సేకరించేందుకు శ్రీవారి సేవకులు ప్రత్యేకంగా నియామకం.- గరుడసేవ రోజున భక్తులకు 14 రకాల వంటకాలు. మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం కేంద్రంలో రోజూ ఉదయం 8 గంటల నుండి రాత్రి 11 గంటల వరకు అన్నప్రసాద వితరణ.- తిరుమలలో 24 ప్రాంతాల్లో సుమారు 4000 వాహనాలకు పార్కింగ్ ఏర్పాట్లు.- తిరుపతిలో అలిపిరి లింక్ బస్‌స్టాండ్, నెహ్రూ మున్సిపల్ గ్రౌండ్, ఇస్కాన్ గ్రౌండ్, ఎస్వీ మెడికల్ కాలేజ్ గ్రౌండ్, భారతీయ విద్యాభవన్ గ్రౌండ్, దేవలోక్, AP టూరిజం ఓపెన్ ఏరియాల్లో మొత్తం 5250 ద్విచక్ర వాహనాలకు, 2700 కార్లకు పార్కింగ్ స్థలం కేటాయింపు.- పార్కింగ్ ప్రదేశాల నుండి తిరుమలకు ఆర్టీసీ బస్సులు. సాధారణ రోజుల్లో ఆర్టీసీ బస్సుల ద్వారా 1900 ట్రిప్పులు, గరుడసేవ రోజున 3200 ట్రిప్పులు తిరిగేందుకు ఏర్పాట్లు. 2000 మంది టీటీడీ భద్రతా సిబ్బంది, 4700 పోలీసు సిబ్బంది, 450 సీనియర్ అధికారులు విధులు.- 3500 మంది శ్రీవారి సేవకుల ద్వారా భక్తులకు సేవలు.

భక్తులకు వైద్య సేవలు అందించేందుకు 60 డాక్టర్లు, 60 మంది పారా మెడికల్ సిబ్బంది.అత్యవసర వైద్య సేవలు అందించేందుకు 14 అంబులెన్స్ లు ఏర్పాటు.

ఈ సమావేశంలో తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు, తిరుపతి మున్సిపల్ కమిషనర్ శ్రీమతి మౌర్య, జేఈవో వీరబ్రహ్మం, ఎస్పీ సుబ్బరాయుడు, సిఈ సత్య నారాయణ, తిరుమల ఏఎస్పీ రామకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.


## మహిళలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి!

**. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పుష్పలత.**



**అంకుశం న్యూస్ ధర్మవరం సెప్టెంబర్ 19:** మహిళలు ఆరోగ్యం పట్ల అశ్రద్ధ ఉండరాదని, అలా ఉన్నచో అనేక రకమైన అనారోగ్యాలు ఎదుర్కోవాల్సి వస్తుందని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పుష్పలత తెలిపారు. ఈ సందర్భంగా వారు మండల పరిధిలోని దర్శనమల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బుడ్డారెడ్డిపల్లి గ్రామంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పుష్పలత ఆధ్వర్యంలో స్వస్థ్ నారి సశ క్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం నందు వైద్యాధికారి మాట్లాడుతూ ఆరోగ్యమైన మహిళలు బలమైన కుటుంబం గురించి ప్రజలకు వివరించారు. అలాగే ఈ కార్యక్రమం నందు రక్తపోటు, మధుమేహం, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్ ,గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ మరియు గర్భవతులకు , బాలింతలకు, పిల్లలకి ఏ సేవలు అందుతాయో వివరించారు. అలాగే వయోవృద్ధుల ఆరోగ్య పరీక్షలు కిషోర్ బాలికల ఆరోగ్య పరీక్షలు గురించి, మానసిక వైద్య సేవలు గురించి ప్రజలకు సవివరంగా తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమం నందు డాక్టర్ తో పాటు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సాంబశివమ్మ, హెల్త్ సూపర్వైజర్ రాజశేఖర్ రెడ్డి , ఐసిడిఎస్ సూపర్వైజర్, ఏఎన్ఎంలు, ఎం.ఎల్.హెచ్.పీలు, హెల్త్ అసిస్టెంట్లు, గ్రామ పెద్దలు గుత్తా సూర్యనారాయణ, రామ్మోహన్, జయప్రకాశ్ రెడ్డి, ఎర్రి స్వామి, కేశవరెడ్డి, దామోదర్ రెడ్డి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## టీటీడీకి మొబైల్ ఫాస్ట్ ఫుడ్ వాహనం విరాళం



**అంకుశం న్యూస్ తిరుపతి సెప్టెంబర్ 19:** తిరుమల శ్రీవారికి శుక్రవారం బెంగళూరులోని ఎం.ఎస్.రామయ్య విద్యా సంస్థలకు చెందిన శ్రీ ఎం.ఎస్.సుందర్ రామ్ అనే భక్తుడు అన్న ప్రసాదాలను భక్తులకు పంపిణీ చేసేందుకు రూ.14 లక్షల విలువైన అశోక్ లేల్యాండ్ కంపెనీకి చెందిన బడా దోస్త్ మొబైల్ ఫాస్ట్ ఫుడ్ వాహనాన్ని విరాళంగా అందించారు.దీంతో పాటు టీటీడీ శ్రీ వేంకటేశ్వర గో సంరక్షణ ట్రస్టుకు రూ.10లక్షలు విరాళం అందించారు. ఈ మేరకు దాత శ్రీవారి ఆలయం ముందు టీటీడీ అదనపు ఈవో శ్రీ సి.హెచ్.వెంకయ్య చౌదరికి వాహనం తాళాలు, డీడీని అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో లోకనాథం, డిఐ వెంకటాద్రి నాయుడు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ నిషేధిస్తాం

-మొదటిపేజీ తరువాయి

నియంత్రణ బోర్డు (పీసీబీ)లో ఎవరినీ నియమించలేదు. కాలుష్య నియంత్రణ స్థానిక సంస్థలతో సంబంధమున్న అంశం. పీసీబీలో ప్రత్యేకంగా ఉద్యోగులు లేరు. రాంకీ సంస్థకు షోకాజ్ నోటీసులు ఇచ్చి చర్యలు తీసుకున్నాం. వెంటనే చర్యలు తీసుకుంటే చాలా కుటుంబాలు రోడ్డున పడతాయి. కాలుష్య నియంత్రణ బాధ్యత పరిశ్రమలదే కాదు.. ప్రజలు, అధికారులది కూడా. రాంకీపై నిర్ణయం తీసుకుంటే గత ప్రభుత్వంలా కక్ష సాధింపు అనే ప్రచారం జరిగే ప్రమాదముంది. పారిశ్రామికవేత్తలను భయపెట్టడం మా ఉద్దేశం కాదు.. కూర్చోబెట్టి సమస్యను చెబుతాం. గతం ప్రభుత్వంలా ఇప్పుడు జరగదు అని పవన్ కళ్యాణ్ అన్నారు

## ఉచిత వైద్య శిబిరమును సద్వినియోగం చేసుకోండి.. డాక్టర్ అరిగెల గణేష్.

**అంకుశం న్యూస్ ధర్మవరం సెప్టెంబర్ 19:** పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ రోడ్, సాయి నగర్, తిరుమల లాడ్జ్ ఎదురుగా గల అరిగెల పోతన్న హాస్పిటల్ లో ఈనెల 21వ తేదీ ఆదివారం ఉదయం పది గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఉచిత వైద్య శిబిరమును నిర్వహిస్తున్నట్లు డాక్టర్ గణేష్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉబ్బిన సిరలు సమస్యలతో బాధపడుతున్న వారికి, కోతలు, కుట్లు లేని చికిత్స, ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని, అధునాతన లేజర్ చికిత్సతో సదుపాయం కలగని తెలిపారు. ఈ అవకాశాన్ని పట్టణ, గ్రామీణ ప్రాంత పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఉచిత అపాయింట్మెంట్ కొరకు సెల్ నెంబర్ 9154991961 ను సంప్రదించాలని తెలిపారు.



## సెప్టెంబరు 23 నుండి అక్టోబరు 02వ తేదీ వరకు ఉపమాక శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు

**అంకుశం న్యూస్ తిరుపతి సెప్టెంబర్ 19:** అనకాపల్లి జిల్లా ఉపమాకలోని టిటిడికి అనుబంధంగా ఉన్న శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు సెప్టెంబరు సెప్టెంబర్ 23 నుండి అక్టోబర్ 02వ తేదీ వరకు వైభవంగా జరగనున్నాయి. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా సెప్టెంబరు 23న ఉదయం 9.30 గంటలకు తిరువీధిలో బ్రహ్మోత్సవ కావడి ఊరేగింపుతో ఈ ఉత్సవాలు శాస్త్రోక్తంగా ప్రారంభం కానున్నాయి. సాయంత్రం స్వామి వారి ఉత్సవాలలో భాగంగా విష్వక్సేన పూజ, పుణ్యాహ వాచనం, రుత్విక్ వరుణ, కంకణ ధారణ, అంతరాలయ పూజ నిర్వహిస్తారు. తదుపరి రాత్రి చిన్నపల్లకీ ఉత్సవం, అశ్వ వాహనసేవ నిర్వహిస్తారు.

**బ్రహ్మోత్సవాల్లో వాహనసేవల వివరాలు :**

తేదీ ఉదయం సాయంత్రం24.09.2025 పెద్ద పల్లకీ ఉత్సవం శేష తల్ప వాహనం25.09.2025 రాజాధి రాజ వాహనం హంస వాహనం 26.09.205 ఇత్తడి సప్పరం పెద్ద పల్లకీ వాహనం 27.09.2025 ఆంజనేయ వాహనం లక్కగరుడ వాహనం 28.09.205 సప్పరం వాహనం రాజాధిరాజ వాహనం29.09.2025. ఇత్తడి గరుడ వాహనం 30.09.2025. రథోత్సవ01.10. 2025 గజవాహనం - మృగవేట 02. 10. 2025. పెద్వినోదోత్సవం) సెప్టెంబరు 24 నుండి అక్టోబరు 02 వరకు శ్రీ సుదర్శన పెరుమాళ్ వారిని పల్లకీలో వేంచేపు చేసి ఆలయంలోనూ మరియు స్వామి వారి మాడ వీధులలోను తిరువీధి ఉత్సవం నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ప్రతిరోజూ టిటిడి హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో హరికథా పారాయణం, అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక, భక్తి సంగీత కార్యక్రమాలు నిర్వహిస్తారు.

## ధర్మవరం లో 21 న టీడీపీ యువ నేత ధర్మవరం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి

**పరిటాల శ్రీరామ్ జన్మదిన వేడుకలు!**



**అంకుశం న్యూస్ ధర్మవరం సెప్టెంబర్ 19:** ఈనెల 21 వతేది ధర్మవరం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి యువ నేత పరిటాల శ్రీ రామ్ జన్మదిన వేడుకలు ధర్మవరం టీడీపీ శ్రేణులు ఘనంగా నిర్వహించాలని నిర్ణయించాయి. పరిటాల శ్రీ రామ్ యువత ఆశా జ్యోతి అని ఆయన పేరుతో ధర్మవరం లో అనేకమంది టీడీపీ అభిమానులు ఫ్లెక్సీ లు వేశారు. శుభాకాంక్షలు ముందుగా తెలుపుకున్నారు.

## రాయలసీమకు నీళ్లిచ్చి.. రతనాల సీమగా మారుస్తాం

-మొదటిపేజీ తరువాయి

రీఛార్జి చేసుకోవాలి. గతంలో కొండలు, అటవీ ప్రాంతాల్లో ట్రెంచ్ లు తవ్వించాం. ఫాం పాండ్స్ ఏర్పాటు చేసుకోవటం లాంటి ప్రక్రియలు చేపట్టాలి. నీటిని సమర్ధవంతంగా మేనేజ్ చేసుకుంటే కరవు అనే మాట రాష్ట్రంలో ఉండదు. ఏపీని కరవు రహిత రాష్ట్రంగా తయారు చేసే బాధ్యత కూటమి తీసుకుంటుంది. రాష్ట్ర విభజన తర్వాత పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించారు. జూన్ 2 తేదీ కంటే ముందే 7 ముంపు మండలాలను కలపాలని ప్రధానిని కోరాను. పార్లమెంటు సమావేశాని కంటే ముందు ముంపు మండలాలు కలుపుతూ ఆర్డినెన్సును తెచ్చాం. ఆ నిర్ణయంతోనే పోలవరం ప్రాజెక్టు ముందుకు వెళ్లింది. భూసేకరణ, కాంట్రాక్టుల వివాదాలు, కుడి కాలువ లాంటి సమస్యలను దాటుకుని 2019 నాటికి 72 శాతం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేశాం. స్పెల్ వే, స్పిల్ ఛానల్, గేట్లు, కాఫర్ డ్యామ్ పనులు, కుడి కాలువ పనులు వందశాతం పూర్తి చేశాం. 2019%-%24 మధ్య పోలవరం ప్రాజెక్టులో చేసిన పనులు 3.84 శాతం మాత్రమే. 2027 డిసెంబరు నాటికి ప్రాజెక్టును పూర్తి చేసి నీళ్లిస్తాం. గతంలో రూ.400 కోట్లతో డయాఫ్రం వాల్ ను నిర్మించాం. గత పాలకుల అసమర్థ పాలన వల్ల పోలవరం డయాఫ్రం వాల్ కొట్టుకు పోయింది. కాంట్రాక్టర్లను మార్చొద్దని కేంద్ర జలసంఘం చెప్పినా గత పాలకులు వినలేదు. 2025 డిసెంబరు నాటికి డయాఫ్రం వాల్ పూర్తి చేస్తాం. పోలవరం ఎడమ కాలువ పనుల్ని రూ. 960 కోట్లతో టెండర్లు పిలిచాం. దీనిని పూర్తి చేసి ఉత్తరాంధ్రకు నీళ్లిస్తాం. రూ.894 కోట్ల నిధులు నిర్వాసితులకు నిధులు ఇచ్చాం. పట్టిసీమ ప్రాజెక్టు ద్వారా 439 టీఎంసీల నీటిని కృష్ణా డెల్టాకు తరలించాం. పొదుపు చేసిన నీటిని శ్రీశైలం నుంచి రాయలసీమ ప్రాంతానికి తరలించి నీరిచ్చాం. గత ప్రభుత్వంలో పట్టిసీమ ఎత్తిపోతలను వినియోగించలేదు. సీబీఎన్ కు పేరు రాకూడదనే ప్రజాధనంతో కట్టిన పట్టిసీమను వాడకుండా వదిలేశారు. ప్రజావేదికను కూల్చేసి విధ్వంసంతో పాలన ప్రారంభించారు. 1987లో ఎన్టీఆర్ సంకల్పించిన హంద్రీనీవా కాలువ ద్వారా 738 కిలోమీటర్ల నీటిని తరలించి చిట్టచివరి ప్రాంతానికి తీసుకెళ్లాం. వందరోజుల్లోనే రూ. 3800 కోట్లను మంజూరు చేసి 3850 క్యూసెక్కుల నీటిని పారిస్తున్నాం. పులివెందుల చెరువుకు కూడా నీటిని కూటమి ప్రభుత్వమే ఇస్తోంది. హంద్రీనీవాపై ఇప్పటి వరకూ రూ.13 వేల కోట్ల రూపాయల మేర ఖర్చు పెట్టాం. 40 టీఎంసీల మేర నీటిని తరలించుకోవచ్చు. 468 చెరువులను నింపే ప్రయత్నం చేస్తున్నాం. రాయలసీమలోని అన్ని రిజర్వాయర్లలోనూ నీటిని నింపేలా ప్రణాళికలు చేసుకున్నాం అని సీఎం చంద్రబాబు నాయుడు వెల్లడించారు.

## జగన్‌కు నమ్మినబంటు.. ఆలూరు సాంబశివారెడ్డికి కీలక పదవి

-మొదటిపేజీ తరువాయి

కార్యక్రమానికి వైఎస్ జగన్ శ్రీకారం చుట్టారు అందులో భాగంగా అనంతపురం జిల్లాకు చెందిన యువ నాయకులు ఆలూరు సాంబశివారెడ్డికి పార్టీలో పలు కీలక పదవులను అప్పజెప్పారు ఆలూరు సాంబశివారెడ్డికి పార్టీలో తగిన గౌరవం ఇవ్వడం పట్ల పార్టీలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది ఇంకా రాబోవు రోజుల్లో వైయస్ జగన్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి అనేక చర్యలు తీసుకునే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది పార్టీలో యువ నాయకులను యువతను పెద్ద ఎత్తున ప్రోత్సహించాలని నిర్ణయించడంతో యువకులకు పెద్దపీట వేస్తున్నారు

వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన నమ్మినబంటు అయిన అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గానికి చెందిన ఆలూరు సాంబశివారెడ్డికి పార్టీలో కీలకపదవి కట్టబెట్టారు. ఆయన్ను వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యక్రమాల పర్యవేక్షణ చీఫ్ ( వైఎస్సార్‌సీపీ స్టేట్ అడ్మిన్ హెడ్)గా నియమించారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన పాదయాత్రలో ఆలూరు సాంబశివారెడ్డి వెన్నంటే ఉంటూ పార్టీ అధినేత వద్ద తనదైన ముద్ర వేసుకున్నారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి విద్యా సలహాదారుగా, ఆంధ్రప్రదేశ్ స్కూల్ ఎడ్యుకేషన్ కంట్రోల్ అండ్ మానిటరింగ్ కమిషన్‌కు సెక్రటరీగా నియమితులయ్యారు. అదే సమయంలో సాంబశివారెడ్డి సతీమణి జొన్నలగడ్డ పద్మావతి శింగనమల ఎమ్మెల్యేగా కూడా ఉన్నారు. ఇదివరకు ఆలూరు సాంబశివారెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎన్ఆర్ఐ విభాగం గ్లోబల్ కోఆర్డినేటర్‌గా వ్యవహరిస్తున్నారు. యూకే, కెనడా, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, ఖతార్, కువైట్ వంటి దేశాల నుండి వందలాది మంది ఎన్ఆర్ఐ నాయకులతో వైఎస్ జగన్ సమావేశాలను సమన్వయం చేశారు, పార్టీకి అంతర్జాతీయ మద్దతును బలోపేతం చేశారు. అంతేకాకుండా అనంతపురం జిల్లాలోని రోటరీపురంలో 2008లో శ్రీనివాస రామానుజన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎస్ఆర్ఐటీ)ని స్థాపించి, దానికి సెక్రటరీ, కరస్పాండెంట్‌గా వ్యవహరిస్తున్నారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో నాడు%-%నేడు కార్యక్రమం ద్వారా పాఠశాలల ఆధునీకరణ, 17 కొత్త మెడికల్ కాలేజీల స్థాపన, ఎంబీబీఎస్ సీట్ల సంఖ్య రెట్టింపు వంటి విద్యా సంస్కరణలకు మద్దతుగా ఆయన కృషి చేశారు. ప్రస్తుతం ఏపీలో వైఎస్సార్‌సీపీ రాజకీయంగా గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటున్న సమయంలో ప్రభుత్వ తప్పిదాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు వీలుగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి యువతకు ప్రాధాన్యత ఇచ్చి ఆలూరి సాంబశివారెడ్డి కీలక పదవి కట్టబెట్టారని పార్టీలో చర్చ జరుగుతోంది.

## వైసీపీ పాలనలో మెడికల్ కాలేజీల నిర్మాణం చేయలేక మాపై నిందల

**– వైసిపి పార్టీ నేతలకు పిపిపికి,ప్రైవేటీకరణకు మధ్య తేడా కూడా తెలియదా?**


**అంకుశం న్యూస్ అనంతపురం సెప్టెంబర్ 19:** వైసిపి పాలనలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మెడికల్ కళాశాలలు నిర్మాణం పూర్తి చేయకుండా శంకుస్థాపనలు, శిలాఫలకాలు మాత్రమే వేసి తమ పార్టీ కార్యాలయాలు రాజభవనాల్లాగా నిర్మించుకోవడం జరిగిందని ఏపీ పద్మశాలి సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పోతుల లక్ష్మీనరసింహులు అన్నారు. శుక్రవారం స్థానిక తెలుగుదేశం పార్టీ అర్బన్ కార్యాలయం నందు నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కడియాల కొండన్న, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి లక్ష్మీ నరసింహ,31వ డివిజన్ ఇంచార్జ్ సాకే జయప్ప, టిడిపి బీసీ సెల్ జిల్లా నాయకులు రామలింగ, ఫణీంద్ర, హరి, జానపాటి సత్యనారాయణ లతో కలిసి పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలు తీసుకొచ్చామని గొప్పలు చెప్పుతున్న వైసిపి నేతలు కాలేజీల నిర్మాణం ఎంతవరకు వచ్చిందో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. ఏ ఒక్క కళాశాల అయినా ఫ్యాకల్టీని తీసుకొచ్చారా, ఒక్క ఎంబిబిఎస్ సీటు అయినా భర్తీ చేశారా అని మండిపడ్డారు. ఐదు సంవత్సరాల పాలనలో మెడికల్ కళాశాల నిర్మాణం చేపట్టకుండా నిధులను మళ్లించి వైద్య విద్యార్థిని విద్యార్థుల ఆశలను అడియాసలు చేసి నేడు వైసీపీ యువజన విభాగం ఆధ్వర్యంలో పెనుగొండ మెడికల్ కళాశాల వద్ద ధర్నాకు పూనుకోవడం ఎంతవరకు సభమని ప్రశ్నించారు. అనంతపురం నగరంలో స్థానిక హెచ్ ఎల్ సి ఆఫీసు వద్ద వైసీపీ జిల్లా కార్యాలయం వేగంగా నిర్మాణం చేసిన మీకు రాష్ట్రంలో మెడికల్ కళాశాల నిర్మాణంలో ఎందుకు ఆలస్యం చేశారు అని ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలని కోరారు. పిపిపి విధానం వలన బిల్డింగు, ఇన్ఫ్రా వరకు మాత్రమే ప్రైవేటు వారి పని అని, కాలేజీల మేనేజ్మెంట్ మొత్తం ప్రభుత్వానిదేనని తెలిపారు. మొదటి పేజ్ లో పులివెందుల, ఆదోని, మార్కాపురం, మదనపల్లెలో నిర్మాణాలు, సౌకర్యాలు, ఎంబీబీఎస్ సీట్లను కేటాయించి అందుబాటులోకి తేవడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయడం అభినందనీయమన్నారు. అదే విధంగా ఫేస్ టులో పెనుకొండ, పాలకొల్లు, అమరాపురం, నర్సీపట్నం, బాపట్ల, పార్వతీపురం కాలేజీలను అందుబాటులోకి తేవడం జరుగుతుందని తెలిపారు. వైసిపి పాలనలో మెడికల్ కళాశాలల నిర్మాణం కోసం నిధులు అరకొరగా ఖర్చు చేయడం జరిగిందని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 15 నెలల్లోనే 516 కోట్లతో మెడికల్ కళాశాలల నిర్మాణం పూర్తి చేసేందుకు నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. వైసీపీ నేతల అసత్యపు ప్రచారాన్ని అడుగడుగునా అడ్డుకుంటామని హెచ్చరించారు..

# నా భూమి నాకు ఇప్పించండి..!

**-అన్ని కోర్టులు తిరిగాను, అలసిపోయాను**

**- ప్రభుత్వాన్ని కోరుతున్న మాజీ విఆర్ఓ**





**పోరుమామిళ్ల, సెప్టెంబర్ 19(అంకుశం పత్రిక) :** ప్రభుత్వానికి దానంగా ఇచ్చిన భూమి ప్రభుత్వం సద్వినియోగం చేసుకోకుండా నిరూపయోగంగా అలాగే వదిలి వేశారని అందువల్ల నాభూమి నాకు కావాలని, తిరిగి ఇప్పించాలని మాజీ విఎమ్, విఆర్ఓ కొండా నరసింహారెడ్డి ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు... పట్టణంలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు కోసం అప్పటి మంత్రి బద్వేల్ నియోజవర్గం ఎమ్ఎల్ఏ బిజివేముల వీరారెడ్డి కోరిక మేరకు మండలంలోని రంగసముద్రం గ్రామ సర్వే నెంబర్ 1009/ఏ/1 భూమిని నేను సిపారసు చేయడం జరిగిందని, కానీ కొన్ని కారణాలవల్ల వీలు పడక పోవడంతో నా స్వంత స్థలం సర్వే నెంబర్ 972/ఏ లోని 60 సెంట్ల స్థలాన్ని 2000 సంవత్సరంలో ప్రభుత్వానికి ఇచ్చి రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందని అన్నారు. కానీ నా భూమి ఫైర్ స్టేషన్ నిబంధనల ప్రకారం నిర్మాణానికి అనువుగా లేదని ప్రభుత్వం వారు మరల అంతకు ముందు చూసిన 1009/ఏ /1 సర్వేనెంబర్ లోని ఎకరా స్థలంలోనే అగ్ని మాపక కేంద్రం ఏర్పాటు చేసుకున్నారని అన్నారు. నేను ఇచ్చిన స్థలం నిరూపయోగంగా ఇప్పటికీ అలాగే వుందని, ఆ స్థలంలో ట్రాన్స్ఫార్మర్, బోరు ఇప్పటికీ నాపేరు మీదనే వున్నాయని, చుట్టూ బండలు కూడా వేశానని, పిల్లర్లు కూడా వేశానని నరసింహారెడ్డి చెబుతున్నారు. ఈ స్థలం కోసం ఎన్నో కోర్టులు తిరిగానని, ప్రస్తుతం కర్నూల్ కోర్టులో ఉందని ఆయన చెబుతున్నారు. నా స్థలం నాకిచ్చేందుకు తిప్పి, తిప్పి పెడుతున్నారని ప్రస్తుతం నా వయస్సు 80 సంవత్సరాలు అని, 40 సంవత్సరాలకాలంపాటు విఎమ్ గా, విఆర్ఓ గా పనిచేశానని అన్నారు. ఈ మధ్య గుండెకు స్టెంట్ కూడా వేసుకున్నానని, ఆర్థిక ఇబ్బందుల్లో వున్నానని, మునుపటి మాదిరి నాకు పోరాడే శక్తి కూడా లేదని, దయచేసి నాస్థలం నాకు ఇవ్వండి అంటూ నరసింహారెడ్డి ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# రాజమండ్రిలో హోరెత్తిన "ఛలో మెడికల్ కాలేజ్" ఉద్యమం

- ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సాగిన ఉద్యమం
- ప్రభుత్వమెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా యువజన, విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో ఉద్యమం
- అడుగు అడుగున వైసిపి నేతలను అడ్డుకున్న అడ్డుకున్న పోలీసులు
- అధిక సంఖ్యలో యువజన, విద్యార్థి విభాగకార్యకర్తలు
- రోడ్డుపైనే బైఠాయించి వైసీపీ నేతలు ఆందోళన







**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ సెప్టెంబర్ 19:** తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి కేంద్రంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఉగ్రరూపం దాల్చిన నిరసన కార్యక్రమం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు "ఛలో మెడికల్ కాలేజ్"ఉద్యమం కోసం జక్కంపూడి రాజా గారి నివాసం నుంచి బయలుదేరిన పార్టీ జిల్లా అధ్యక్షులు చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ, అమలాపురం పార్లమెంట్ పరిశీలకురాలు జక్కంపూడి విజయలక్ష్మి, అనపర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి, యువ నాయకులు జక్కంపూడి గణేష్, రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ ఇంచార్జ్ గూడూరి శ్రీనివాస్, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు రమేష్, నందెపు శ్రీనివాస్, మేడపాటి షర్మిల రెడ్డి, పోలు విజయలక్ష్మి తదితరులను పోలీసులు అడ్డుకోవడంతో ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు రోడ్డుపైనే బైఠాయించి నిరసన తెలియజేశారు. ఈ ఉద్యమంలో అధిక సంఖ్యలో విద్యార్థి విభాగం, యువజన విభాగం కార్యకర్తలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ పోస్టుల భర్తీ చేస్తాం

- గతంలో పశువైద్యుల నియామక భర్తీని పాతరేసిన వైసీపీ
- పాడి రైతులకు గ్రామ స్థాయిలో వెటర్నరీ అసిస్టెంట్ల సేవలు
- అసెంబ్లీలో మంత్రి అచ్చెన్నాయుడు



**(అంకుశం ప్రతినిధి, అమరావతి, సెప్టెంబర్ 19):** వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ పోస్టులను త్వరలో భర్తీ చేస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వెల్లడించారు. శుక్రవారం అసెంబ్లీలో మంత్రి మాట్లాడుతూ.. వైసీపీ పాలనలో ఐదు సంవత్సరాల పాటు పశుసంవర్ధక శాఖకు తాళాలు వేసి పశువైద్యుల నియామక భర్తీకి సంబంధించి ఒక్క పోస్టు కూడా భర్తీ చేయలేదని, తద్వారా పాడి రైతులు, పశువుల సంరక్షణ పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని దుయ్యబట్టారు. 2014-2019 సమయంలో సీఎం చంద్రబాబు చొరవతో పశువైద్యుల నియామక భర్తీకై నోటిఫికేషన్ ఇచ్చి 2017 సంవత్సరంలో 303, 2018లో మరొక నోటిఫికేషన్ ఇచ్చి 223 వెటర్నరీ డాక్టర్స్ పోస్టులు బర్తీ చేశామని తెలిపారు. రాష్ట్రంలో పశువైద్యానికి ఇబ్బందులు ఎదుర్కొకూడదని ప్రత్యాహ్నాయంగా గ్రామస్థాయిలో దాదాపుగా 6137 మంది వెటర్నరీ అసిస్టెంట్స్ చే వైద్యసేవలు అందచేస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ ల 293 ఖాళీలు భర్తీ చేసేందుకు 258 పోస్టులను నిర్ధారించి ఆర్థిక శాఖకు ప్రతిపాదించడం జరిగిందని మంత్రి అచ్చెన్న తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని 24.84 కోట్లతో ప్రతిపాదనలు సత్వరమే చేపట్టాలని ఆర్థిక శాఖకు తెలియజేశామని, ఆదేశాలు రాగానే రిక్రూట్మెంట్ చేస్తామని అన్నారు. కొవ్వూరు నియోజకవర్గంలోని తాళ్లపూడి మండలంలో పశువులు వింత వ్యాధితో చనిపోతున్నాయన్న సమాచారం తెలిసిన వెంటనే అప్రమత్తమై అధికార యంత్రాంగంతో మాట్లాడామని, 7 పశువులు చనిపోయాయని, సాంపిల్స్ కలెక్ట్ చేసామని తెలిపారు. వ్యాధి ఎలా సోకుతుందో అందుకు కారణాలు అన్వేషించి నివారణ చర్యలు చేపడతామని మంత్రి అచ్చెన్న హామీ ఇచ్చారు. 2014-2019 సమమంలో 3 నెలలకొకసారి పశువులకు ఇచ్చే వ్యాక్సిన్ ను, ప్రతి నెల గ్రామాలలో నిర్వహించే పశు వైద్య శిబిరాలు, దాణా అందచేత వైసీపీ హయాంలో నిలిపివేశారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినాక మళ్లీ ఈ సదుపాయాలను పాడి రైతులకు అందచేస్తూ పాడిపరిశ్రమ అభివృద్ధిని గాడిన పెడుతున్నామని మంత్రి అచ్చెన్న తెలిపారు. ప్రతి కుటుంబం పశుపోషణను ప్రోత్సహించాలని దాని వలన ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందని అన్నారు.

## అమరావతి నగరం అత్యంత అందమైన నగరంగా మారనుంది :ఎంపీ కేశినేని శివనాథ్

- దేశ జీడీపీలో కీలకపాత్ర పోషిస్తున్న రియల్ ఎస్టేట్ రంగం
- అమరావతి ప్రాపర్టీ షోను ప్రారంభించిన ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్





**అంకుశం ప్రతినిధి విజయవాడ : సెప్టెంబర్ 19 :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అమరావతి రాజధాని దేశంలోనే అత్యంత అందమైన నగరంగా మారనుందని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. నగరంలోని ఎ కన్వెన్షన్ సెంటర్ లో నారెడ్కో ఆధ్వర్యంలో అమరావతి ప్రాపర్టీ షోను శుక్రవారం ఎంపీ కేశినేని శినవాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ ప్రారంభించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేశారు. మూడు రోజుల పాటు ఈ ప్రాపర్టీ షో జరగనుంది. ఈ ప్రాపర్టీలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శించారు. అలాగే కొన్ని స్టాల్స్ ను ప్రారంభించటం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎంపీ కేశినేని శివనాథ్ ను నిర్వహకులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ, నారెడ్కో ఆధ్వర్యంలో అమరావతి ప్రాపర్టీ షో నిర్వహించడం సంతోషకరమని, సొంతింటి కలను సాకారం చేసుకోవాలనుకునే వారికి ఇది ఒక అద్భుతమైన వేదికగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. అమరావతి నగరం భవిష్యత్తులో భారతదేశంలోనే అత్యంత అందమైన నగరంగా మారబోతోందని, ఈ ప్రాంతంలో పెట్టుబడులు పెట్టడం వలన పెట్టుబడిదారులకు మంచి భవిష్యత్తు లభిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. రియల్ ఎస్టేట్ రంగానికి కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ఇప్పటికే నాలా చట్టంలో బిల్డర్లకు సౌలభ్యం కల్పించేలా మార్పులు చేశామని గుర్తుచేశారు. రియల్ ఎస్టేట్ రంగం వేలాదిమందికి ఉపాధి కల్పించడమే కాకుండా దేశ జీడీపీలో కీలక పాత్ర పోషిస్తుందని ఆయన చెప్పారు. ఈ రంగానికి సంబంధించి ఏవైనా సమస్యలు వస్తే అవి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని ఎంపీ కేశినేని శివనాథ్ భరోసా ఇచ్చారు. అమరావతి ప్రాపర్టీ షోలో నగర భవిష్యత్ రూపురేఖలు ప్రతిబింబించబడ్డాయని, సొంత ఇంటి కల నెరవేర్చుకోవాలనుకునే వారికి ఈ ప్రాపర్టీ షో ఒక గొప్ప అవకాశమని ఎంపీ కేశినేని శివనాథ్ పేర్కొన్నారు. నగర వాసులు తప్పక ప్రాపర్టీ షోను సందర్శించి, సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నార్కెడో ఏపీ ప్రెసిడెంట్ గద్దె చక్రథర్,నారెడ్కో ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ పరుచూరి కిరణ్, నారెడ్కో ఏపీ సెక్రటరీ మామిడి సీతారామయ్య, నారెడ్కో సెంట్రల్ జోన్ ప్రెసిడెంట్ సందీప్ మండవ, నారెడ్కో సెంట్రల్ జోన్ సెక్రటరీ ఎస్.వి.రమణ, నారెడ్కో సెంట్రల్ జోన్ కోశాధికారి పి.వి.కృష్ణ, నారెడ్కో సెంట్రల్ జోన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వి.వంశీ కృష్ణ, నారెడ్కో సెంట్రల్ జోన్ ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ జి.హరి ప్రసాద్ రెడ్డి లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్కూళ్లను దత్తత తీసుకున్న నటి మంచు లక్ష్మీ



ఈ పాఠశాలల్లో డిజిటల్ తరగతులు, కంప్యూటర్లు, మౌలిక సదుపాయాలను కల్పించేందుకు కృషి. టీజ్ ఫర్ ఛేంజ్ అనే స్వచ్ఛంద సంస్థను ప్రారంభించిన మంచు లక్ష్మీ. గతంలో తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో కూడా ఆమె ఈ సంస్థ ద్వారా సేవా కార్యక్రమాలను చేపట్టారు. ఆమె నటించిన దక్ష మూవీ సెప్టెంబర్ 19న రిలీజ్ అవుతోంది. ఈ సందర్భంగా వరుసగా ప్రమోషన్లు చేస్తున్న లక్ష్మీ....

## సెప్టెంబర్ 23న మెగా జాబ్ మేళా : మడకశిర

**జాబ్ మేళా పోస్టర్ విడుదల చేసిన జిల్లా కలెక్టర్ శామ్ ప్రసాద్**



**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి సెప్టెంబర్ 19:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యా భివృద్ధిసంస్థ ఆధ్వర్యంలో, సుమారు బహుళ జాతీయ 11 కంపెనీలు హాజరు... నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలి.... జిల్లా కలెక్టర్, శ్రీ సత్య సాయిజిల్లా , ఆంధ్రప్రదేశ్. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 23, 2025 వ తేదీన మంగళవారం ఉదయం 9-00 గంటలకు మడకశిర లోని SYTR ప్రభుత్వ డిగ్రీ కాలేజ్, మడకశిర, దాదాపు 11 కంపెనీలతో మెగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని, సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ తెలిపారు జిల్లాలోని నిరుద్యోగ యువతీ , యువకులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ మెగా జాబ్ మేళా లో 11 బహుళ జాతీయ కంపెనీలు పాల్గొనుచున్నాయని , వాటి ద్వారా జిల్లాలోని నిరుద్యోగ యువతి యువకులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ అన్నారు మెగా జాబ్ మేళాలో H1 HR Solutions , Credit access, Drogo drones, PVRINOX, ACT, Tata electronics, DSC, KIML, LMS, Dr Reddy%μ%s, Hyundai mobis, లాంటి 11 బహుళ జాతీయ కంపెనీలు పాల్గొనుచున్నాయన్నారు. ఈ మెగా జాబ్ మేళాలో హాజరు అయ్యే నిరుద్యోగ యువతీ,యువకులు విద్యార్హతలు పదవ తరగతి,ఇంటర్, ఐ.టి.ఐ, డిప్లొమా,బి. ఫార్మసీ /M. ఫార్మసీ, నర్సింగ్ / ఎనీ డిగ్రీ , ఎనీ బి.టెక్, పి.జి, చదివిన వారు 18 సంవత్సరాల నుంచి 35 సంవత్సరాల వయసు కలిగిన అభ్యర్థులు అర్హులని,ఈమెగా జాబ్ మేళా లో సెలెక్ట్ అయిన అభ్యర్థులకి నెలకి రూ 10 వేల నుండి 25 వేల వరకు జీతం ఉంటుందని తెలియజేశారు. ఈ ఇంటర్వ్యూలకు హాజరు అయ్యే అభ్యర్థులు ఖచ్చితంగా విద్యార్హత పత్రాలు జిరాక్స్,ఆధార్ కార్డ్,రెండు ఫోటోలతో అర్హత కలిగిన నిరుద్యోగ యువతి,యువకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు , 9966682246, ఫోన్ నంబర్స్ కు సంప్రదించాలని తెలియజేశారు. అర్హత కలిగిన అభ్యర్థులు https://naipunyam.ap.gov.in/user-registration లో రిజిస్టర్ చేసుకోగలరు...


## భూగర్భ జలాలను పెంచే నూతన విధానాన ప్రాజెక్టు రిపోర్ట్ ను కోనసీమ జిల్లా కలెక్టర్ కు అందించిన చైర్మన్ మురాలశెట్టి,వైస్ చైర్మన్ తమలంపూడి, డీసీలు





**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ సెప్టెంబర్ 19:** రాష్ట్రంలో ఉన్న సాగునీటి సంఘాలు కేవలం కాలువలకే పరిమితం కాకుండా వారి పరిధిలో ఉన్న చెరువులు ఇతర జల వనరులు కాపాడడంతో పాటు వాటిని నీటితో నింపి భూగర్భ జలాలు పెంచే బాధ్యతలపై దిశా నిర్దేశం చేసిన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ సూచనలు మేరకు చెరువుల్లో భూగర్భ జలాలు పెంచే నూతన పద్ధతిని తయారుచేసి కోనసీమ జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ %ఞాూ% కి అందించిన వాలో గోదావరి తూర్పు డెల్టా ప్రాజెక్ట్ చైర్మన్ మురాలశెట్టి సునీల్ కుమార్ , వైస్ చైర్మన్ తమలంపూడి సుధాకర్ రెడ్డి, కాజులూరు డిసి లాకాని కృష్ణ చైతన్య,కోటిపల్లి డిసి విజయ గోపాల రాజు తదితరులు పాల్గొన్నారు.

## సూర్యనారాయణ మూర్తి వారి ఆలయాన్ని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్య నారాయణరెడ్డి దంపతులు



**కాకినాడ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ సెప్టెంబర్ 19:** కాకినాడ జిల్లా పెదపూడి మండలం గొల్లల మామిడాడ గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీశ్రీశ్రీ ఉషా, చాయా సమేత శ్రీ సూర్యనారాయణ స్వామి వారి ఆలయాన్ని అనపర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి, శ్రీమతి ఆదిలక్ష్మి దంపతులు భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో మేడపాటి తాతారెడ్డి (గ్రామ కన్వీనర్), ద్వారంపూడి శ్రీనివాస్ రెడ్డి (కో-కన్వీనర్), కర్రి శ్రీ వెంకటరెడ్డి (JCS కన్వీనర్), మండ రాజారెడ్డి (రాష్ట్ర ప్రచార కమిటీ కార్యదర్శి), గుత్తుల రమణ (పెదపూడి మండల కన్వీనర్), సబ్బెళ్ళ మోహన్ రెడ్డి, సుబ్రహ్మణ్యం, సబ్బెళ్ళ వెంకటరెడ్డి, రాయుడు రాఘవ తదితరులు ఆలయ కమిటీ సభ్యులు, వైయస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రహదారుల పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

- : పనులు పూర్తి అయ్యాక బిల్లులు నెలలోపు ఖచ్చితంగా ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలి
- : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్





**అంకుశం న్యూస్ అనంతపురం, సెప్టెంబర్ 19 :** అనంతపురం జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో రహదారుల పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, పనులు పూర్తి అయ్యాక బిల్లులు నెలలోపు ఖచ్చితంగా ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఆర్.అండ్.బి, పంచాయతీ రాజ్, ఆర్.డబ్ల్యు.ఎస్, ఎంఎస్ఐడిసి, సమగ్ర శిక్ష, హౌసింగ్, ఇతర ఇంజనీరింగ్ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆయా శాఖల పరిధిలో చేపడుతున్న వివిధ రకాల పనుల్లో ఏవైనా సమస్యలు ఉంటే పరిష్కరించాలన్నారు. పనులు పూర్తి అయ్యాక నెల దాటి ఒక్క బిల్ పెండింగ్ ఉండడానికి వీలు లేదన్నారు. కింద స్థాయిలో నెలదాటి అధికారుల దగ్గర ఉండరాదని, ఆన్ లైన్ లో బిల్ అప్లోడ్ చేయాలన్నారు. ఇందులో ఏదైనా తేడా కనిపిస్తే ఉపేక్షించేది లేదన్నారు. నెలకొకసారి ఇంజనీరింగ్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. వచ్చే నెలకు సంబంధించి ఆర్.అండ్.బి పరిధిలో లక్ష్యం నిర్దేశించుకుని రహదారుల పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఆయా శాఖల అధికారులు పనుల వారిగా వివరాలు, ఎంత విలువైన పని పూర్తి చేశారు, ఎంత బిల్లు అప్లోడ్ చేశారు అనేది తెలపాలన్నారు.

- పంచాయతీ రాజ్ శాఖకు సంబంధించి ఎన్ఆర్ఈజిఎస్ కింద సిసిరోడ్లు, బిటిరోడ్ల నిర్మాణాలను ప్రభుత్వం ప్రాధాన్యతగా చేపట్టడం జరుగుతోందని, ప్రత్యేక దృష్టి పెట్టి మంజూరైన పనులు పూర్తి చేయాలని ఎస్ఈని ఆదేశించారు. పిఎంజిఎస్వై 1 మరియు 3 కింద చేపట్టిన బ్రిడ్జిలు, రోడ్డు పనులు, మిగిలిపోయిన బ్రిడ్జిల పనుల్లో పురోగతి తీసుకురావాలన్నారు. కాంట్రాక్టర్లకు అవసరమైన సహకారం అందించి పనులు పూర్తి చేసేలా చూడాలన్నారు. ఎన్ఆర్ఈజిఎస్, పిఎంజిఎస్వై, ఎంపీ ల్యాడ్స్, 15వ ఫైనాన్స్, డిఎంఎఫ్ పనులకు సంబంధించి మొదలుకాని పనులు ఉండడానికి వీలు లేదని, ఎప్పటికప్పుడు పురోగతి రావాలని, బిల్లులు పెండింగ్ ఉండరాదన్నారు. పనులను వారానికొకసారి మానిటర్ చేయాలని, వచ్చే సమావేశానికి సంబంధించి కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాలన్నారు.
- ఆర్డబ్ల్యుఎస్ శాఖకు సంబంధించి జల్ జీవన్ మిషన్ కింద 798 పనులు మంజూరు కాగా, ఇప్పటివరకు 410 పనులు పూర్తి కాగా, 354 పనులు పురోగతిలో ఉండగా, వాటిని వేగంగా చేపట్టాలన్నారు. డిఎంఎఫ్ గ్రాంట్ కింద, ఉపాధి హామీ కింద చేపట్టిన సిసి ఓపెన్ డ్రైన్ సిస్టం పనులు మొదలుకానివి మొదలు పెట్టాలని ఆదేశించారు. హౌసింగ్ శాఖ కింద అక్టోబర్ 2వతేదీ నాటికి జిల్లాకు కేటాయించిన లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు ప్రతివారం లక్ష్యం నిర్దేశించుకుని పనులు చేపట్టాలని, ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలన్నారు. టిడ్కో పరిధిలో ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయడం, ఇళ్లలో మౌలిక వసతులు కల్పించడం చేపట్టాలని, ఇందుకు సంబంధించి మున్సిపల్ కమిషనర్ లతో సమన్వయం చేసుకొని పని చేయాలన్నారు. జాతీయ రహదారులకు సంబంధించి పెండింగ్ ఉన్న భూసేకరణ పూర్తి చేయడంపై దృష్టి పెట్టాలని ఆదేశించారు.
- ఈ సమావేశంలో ఆర్.అండ్.బి ఎస్ఈ మురళీకృష్ణ, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ సురేష్, పీఆర్ ఎస్ఈ సుబ్బారాయుడు, హౌసింగ్ పిడి శైలజ, ఎన్.హెచ్ పిడి తరుణ్, పబ్లిక్ హెల్త్ ఈఈ ఆదినారాయణ, ఎపిఎంఎస్ఐడిసి ఈఈ శ్రీనివాసులు, ఆర్.అండ్.బి ఈఈ రాజగోపాల్, డిఈ కాటమయ్య, టిడ్కో ఈఈ సుధారాణి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అంతర్ రాష్ట్ర చైన్ స్నాచర్లు అరెస్ట్

- రూ. 35 లక్షల విలువ చేసే 304 గ్రాముల బంగారు ఆభరణాలు, స్వాధీనం
- రూ. 35,500 వేల నగదు, నకిలీ 500 రూపాయల నోట్లు మరియు ప్రింటర్, 2 ద్విచక్ర వాహనాలు స్వాధీనం.
- అనంత జిల్లా ఎస్పీ పి జగదీష్ వెల్లడి









**అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం సెప్టెంబర్ 19:** అంతర్ రాష్ట్ర చైన్ స్నాచర్లు నకిలీ నోట్ల తయారీ చేసే ఇద్దరి నిందితులను అరెస్టు చేయడం జరిగిందని వారి వద్ద నుండి 35 లక్షల విలువ చేసే బంగారు ఆభరణాలు 35,000 నకిలీ నోట్లు నకిలీ నోట్లు తయారు చేసే ప్రింటర్ స్వాధీనం చేసుకోవడం జరిగిందని అనంతపురం జిల్లా ఎస్పీ పి జగదీష్ తెలిపారు. అనంతపురం నగరంలోని పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో మీడియా సమావేశంలో మాట్లాడుతూ వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ పి. జగదీష్ అనంతరం జగదీష్ మాట్లాడుతూ జిల్లాలో పోలీస్ శాఖ చాకచక్యంగా వ్యవహరించి వీరిని అరెస్టు చేయడం జరిగిందని ఇంకా మరి కొంతమందిపై నిఘ ఉంచామని జగదీష్ అన్నారు

**అరెస్టు చేసిన అంతర్రాష్ట్ర నిందితుల వివరాలు :**
. M. జశ్వంత్ ఏ జస్వంత్ ఏ రాజు కంబదూరు భోగం రాజు నేపథ్యం: ఈ ఇద్దరు నిందితులు మంచి స్నేహితులు. క్రికెట్ బెట్టింగ్, పేకాట, తదితర వ్యసనాలకు ఆలవాటుపడి అప్పులు చేశారు. ఈ అప్పులు తీర్చడానికి మరియు వ్యసనాల కొనసాగింపు కోసం ఎలాగైనా సులువుగా డబ్బులు సంపాదించాలని భావించారు. చైన్ స్నాచింగులు మరియు నకిలీ నోట్ల తయారీ, చలామణి కి పాల్పడాలని వ్యూహారచన చేసుకున్నారు.

**చైన్ స్నాచింగులు ఇలా :**
ఈ ఇద్దరు ముఠాగా ఏర్పడి శివారు ప్రాంతాలు, జన సంచారం లేని ప్రదేశాలలో మహిళలను టార్గెట్ చేసి చైన్ స్నాచింగులకు పాల్పడుతూ వచ్చారు. ఈ ఇద్దరు ద్విచక్ర వాహనంపై వెళ్లి అనంతపురము, పుట్లూరు, నార్పల, ఉరవకొండ, తాడిపత్రి పట్టణము మరియు చుట్టుప్రక్కల గ్రామాలు, కడప జిల్లా సింహాద్రిపురము మండలం తదితర ప్రాంతాలలోని ఒంటరి మహిళలను టార్గెట్ చేస్తూ చైన్ స్నాచింగులకు పాల్పడ్డారు. ఊరి బయట, జన సంచారం లేని ప్రాంతాలలో మహిళలను అనుసరించడం, చుట్టూ పరిస్థితులను పరిశీలించడం, అనువైన సమయంలో మహిళల మెడలో ధరించిన చైన్లను లాక్కెళ్లారు. ఇలా దొంగలించిన బంగారు ను విక్రయించి వచ్చిన సొమ్మును జల్సాలకు వాడుకోవాలని దగ్గర పెట్టుకున్నారు. . మొత్తం 12 చైన్ స్నాచింగులు చేయగా ఈ మొత్తం కేసుల్లో పోలీసులు రికవరీ చూపారు దొంగనోట్ల తయారీ & చెలామణి :ఆయాచితంగా డబ్బు సంపాదించాలనే దురాశతో దొంగనోట్ల తయారీ చేసి చెలామణి చేసేందుకు పన్నాగం పన్నారు. కలర్ ప్రింటర్ ద్వారా నకిలీ నోట్లు తయారు చేయడం మొదలెట్టారు. లాంగ్ నోట్ బుక్ లలోని వైట్ పేపర్లు తీసుకుని వాటిల్లో ఒరిజినల్ కరెన్సీ నోట్లను జిరాక్స్ చేసి చెలామణి చేసినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. దొంగనోట్ల తయారీ & చెలామణి గుట్టు ఆదిలోని రట్టయ్యింది. ఈ ముఠాలోని జశ్వంత్ పై ఇదివరకే ఆంధ్ర, కర్నాటకలలో 06 కేసులు:ఈ ముఠాలో జశ్వంత్ కీలక నిందితుడు. ఇతనిపై ఇదివరకే 06 కేసులు ఉన్నాయి. గత నాలుగు సంవత్సరాల నుండీ కర్నాటక రాష్ట్రం పావగడ, అనంతపురము జిల్లా కళ్యాణదుర్గం, కంబదూరు ప్రాంతాలలో వాహనాల దొంగతనము, ఇంట్లో దొంగతనాలు, రాబరీ మరియు చైన్ స్నాచింగ్ లు చేశాడు. 2021 సంవత్సరంలో కర్నాటక రాష్ట్రం పావగడలో -2 మరియు YN హొసకోటలో ఒకటి...2023 లో జిల్లాలోని కళ్యాణదుర్గంలో ఒకటి... 2024 లో కంబదూరు పోలీసు స్టేషన్లో 2 కేసులు ఇతనిపై నమోదయ్యాయి.

**అరెస్టు :** జిల్లాలో చైన్ స్నాచర్లపై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రత్యేక నిఘా వేశారు. పుట్లూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ అయిన పి.సత్యబాబు, అనంతపురము సెంట్రల్ క్రైమ్ స్టేషన్ (C.C.S) ఇన్స్పెక్టర్లు శేషగిరి, జయపాల్ రెడ్డి, వలి బాషు, SI రాజశేఖర్ రెడ్డి మరియు CCS సిబ్బంది హెడ్ కానిస్టేబుళ్లు మల్లికార్జున, చంద్ర శేఖర్, తిరుమలేశు, శ్రీధర్ ఫణి, వెంగప్ప, మక్బుల్, కిరణ్, రఘునాథ రెడ్డి, వేణుగోపాల్, భాస్కర్, మధు మరియు PCs రంజిత్ కుమార్, బాలకృష్ణ, జయరామ్, ఆసిఫ్, దాస్ మరియు పుట్లూరు పోలీసు స్టేషన్ సిబ్బంది ASI. T.S.అనీష్ బాష, HCs, నూరుళ్ళ, అబ్దుల్ రహిమాన్ మరియు PCs రమేశ్, నరేశ్ కుమార్, శివశంకర్, అల్తాఫ్ లు ప్రత్యేక బృందంగా ఏర్పడి రాబడిన సమాచారంతో వీరిని పుట్లూరు మండలం శెనగల గూడూరు గ్రామ సమీపంలో స్పీడ్ బ్రేకర్ వద్ద ఈరోజు పట్టుకున్నారు. జిల్లా ఎస్పీ పి. జగదీష్ ఈ పోలీసు బృందాలకు రివార్డ్ లు ఇచ్చి అభినందించారు.

## అనపర్తి బాలికోన్నత పాఠశాల

# విద్యార్థినులకు ఇండస్ట్రియల్ ఫీల్డ్ విజిట్





**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ సెప్టెంబర్ 19:** ఆంధ్ర ప్రదేశ్ సమగ్ర శిక్ష వారు నిర్వహిస్తున్న వృత్తివిద్య కోర్సుల్లో భాగంగా విద్యార్థులకు ఎల్ ఎన్ జె స్కిల్స్ వారి సహకారంతో అనపర్తి బాలికోన్నత పాఠశాల విద్యార్థినుల కు ఇండస్ట్రియల్ విజిట్ నిర్వహించబడింది. ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్ష నిర్వహిస్తున్న వృత్తి విద్య కోర్సులను ఒకేషనల్ కోర్సు టీచర్స్ చే శిక్షణా కార్యక్రమం పాఠశాలలో జరుగుతున్నది దీనిలో భాగంగా మొదటి ఫీల్డ్ విజిట్ జరిగినదని వృత్తి విద్యా నైపుణ్యాల పెంపొందించేందుకు ఫీల్డ్ విజిట్ లు దోహదపడతాయని ప్రధానోపాధ్యాయిని కె కళ్యాణి తెలియజేశారు. ఈసందర్భంగా పాఠశాల చైర్మన్ నల్లమిల్లి విజయలక్ష్మి, వైస్ చైర్మన్ తాడి కవిత, మాట్లాడుతూ వృత్తి విద్యా కోర్సులు విద్యార్థులు దాగి ఉన్న నైపుణ్యత ను, ఉపాధి అవకాశాలు కు ఎంత గానో తోడ్పడతాయని తెలియజేశారు. సందర్శనలో శ్రీ సత్య కంప్యూటర్ ఎంబ్రాయిడరీ మగ్గం వర్క్ డిజైన్ షాప్ ను 80 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా కంప్యూటర్ ఎంబ్రాయిడరీ అది పని చేయు విధానం దాని ఆపరేటి దాని ఉపయోగం అలాగే చేతితో చేసిన మగ్గం వర్క్ దారము తయారీ విధానము డయింగ్, డిజైనింగ్ జరిగే విధానము చేనేత పనిముట్ల సహాయంతో వస్త్రాలు తయారీ విధానం పనితీరు అన్నిటినీ విద్యార్థినిలు సంపూర్ణంగా అవగాహన చేసుకున్నారనీ ఒకేషనల్ ట్రైనర్ నాగమణి తెలియజేశారు. సొసైటీ వివరాలను అధ్యక్షురలు శ్రీమతిసత్య విద్యార్థులకు క్షుణ్ణంగా అర్థమయ్యేలా ప్రతి ప్రక్రియను వివరించారు. ఈ సందర్శన ఆద్యంతం సందర్శకుల మదిలో చిరస్మరణీయంగా మిగిలిపోతుంద అని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ సందర్శనలో ఉపాధ్యాయులు పభ,శిరీష, కవిత భాసీర్ బేగం బేబీ తల్లి త్రిమూర్తులు,రాజు ఒకేషనల్ ట్రైనర్ సౌజన్య విద్యార్థినిలు పాల్గొన్నారు.

## ఆమడ గూరు ప్రాంతంలో మెగా సోలార్ ప్రాజెక్టు నెలకొల్పండి .

పరిశ్రమల ఏర్పాటుకు అవసరమయ్యే భూములు పుట్టపర్తి నియోజవర్గంలో అందుబాటులో ఉన్నాయి.

అసెంబ్లీలో ప్రస్తావించిన పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి



**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి సెప్టెంబర్ :19 :**ఉమ్మడి అనంతపురం జిల్లా పరిశ్రమల ఏర్పాటుకు ఎంతో అనుకూలమైన ప్రాంతమని ఈ ప్రాంతంలో అందుకు అవసరమైన తగినన్ని భూములు ఉన్నాయని పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. అనంతపురం ,సత్యసాయి ఉమ్మడి జిల్లా కర్ణాటక రాజధాని బెంగళూరుకు మరి ముఖ్యంగా అంతర్జాతీయ విమానాశ్రయానికి అత్యంత సమీపంలో ఉండడం వల్ల ఈ ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటుకు అనువైన ప్రాంతమని పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి శుక్రవారం శాసనసభలో జరిగిన ప్రశ్నోత్తరాల సమయంలో పరిశ్రమల ఏర్పాటు పై ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా పుట్టపర్తి నియోజకవర్గం లోని కప్పల బండ పంచాయతీలో ఏపీఐఐసీ ద్వారా 2017 లో ఎకరా 11.74 లక్షల తో 104. 64 ఎకరాలను అప్పటి టిడిపి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో అప్పటి మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి గారి ప్రత్యేక చొరవతో పరిశ్రమలు ఏర్పాటుకు భూముల సేకరించారు. పుట్టపర్తి మండలం కప్పల బండ పంచాయతీలో సూక్ష్మ చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమలు ఏర్పాటు కోసం ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో ఎన్ని పరిశ్రమలు నెలకొల్పారు ఎంతమందికి అనుమతులు ఇచ్చారు ఇంకా ఎంత మిగులు భూమి ఉందో తెలపాలని ప్రభుత్వం ద్వారా సంబంధిత పరిశ్రమల శాఖ మంత్రి వెల్లడించాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేకంగా కోరారు. అదేవిధంగా పరిశ్రమలు ఏర్పాటు చేసుకున్న ఎస్సీ ఎస్టీ వర్గాలతో పాటు ప్రత్యేకంగా మహిళలకు ప్రభుత్వం ద్వారా పరిశ్రమలకు రాయితీలు మరియు విద్యుత్ రాయితీ వంటి సౌకర్యం కల్పించే అవకాశాలు ఉన్నాయా అని అడిగారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా 2008 నుంచి 2009 మధ్యకాలంలో పుట్టపర్తి నియోజకవర్గం లోని అమడ గూరు ప్రాంతంలో లక్ష కోట్లతో 65 వేల ఎకరాలలో సుమారు 60 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా సైన్స్ సిటీ ఏర్పాటు చేస్తామని ఆనాటి ప్రభుత్వం ఈ ప్రాంత ప్రజలకు హామీ ఇచ్చి ఏపీఐఐసీ ద్వారా సుమారు 402 ఎకరాలు ప్రభుత్వం ద్వారా సేకరించడం జరిగిందన్నారు. ఈ ప్రాంతంలో పరిశ్రమల ఏర్పాటుకు ఏపీఐసీ ద్వారా సేకరించిన భూములతో పాటు ప్రైవేట్ పరంగా ఎంతో అనుకూలమైన భూములు చౌక ధరకు లభించే అవకాశం ఉందని ప్రభుత్వం ప్రత్యేక దృష్టితో ఈ ప్రాంతంలో పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారిని, రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రిని కోరుతున్నాను. బెంగళూరుకు అత్యంత దగ్గరగా ఉండడంతోపాటు మిగతా ప్రాంతాల కంటే ఈ ప్రాంతంలో తక్కువ ధరకే భూములు లభించే అవకాశాలు ఉన్నాయని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా ఈ ప్రాంతంలో ప్రభుత్వం ద్వారా మెగా సోలార్ ప్రాజెక్టు ఏమైనా నెలకొల్పే అవకాశాలు ఉన్నాయా ?అని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అసెంబ్లీలో ప్రభుత్వం ద్వారా రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రిని ప్రత్యేకంగా కోరారు.

## విజయవాడ ఉత్సవ్ తొలి ఆహ్వాన పత్రికను కనకదుర్గమ్మకు సమర్పించిన ఎంపీ కేశినేని శివనాథ్

ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన విజయవాడ ఉత్సవ్ కమిటీ సభ్యులు



**అంకుశం ప్రతినిధివి జయవాడ: సెప్టెంబర్ 19:** ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న శ్రీ కనకదుర్గమ్మ ఆలయంలో విజయవాడ ఉత్సవ్ సభ్యులు ఎంపీ కేశినేని శివనాథ్, ముత్తవరపు మురళీకృష్ణ శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. విజయవాడ ఉత్సవ్ తొలి ఆహ్వాన పత్రికను అమ్మవారికి సమర్పించారు. ఆలయానికి విచ్చేసిన ఎంపీ శివనాథ్ కి ఆలయ ఈవో శీనా నాయక్ ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. ఆలయంలో అమ్మవారికి విజయవాడ ఉత్సవ్ తొలి ఆహ్వాన పత్రిక ను సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వీరికి వేదపండితులు తీర్థ ప్రసాదాలు అందజేసి, ఆశీర్వచనాలతో ఆశీస్సులు అందించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ విజయవాడ ఉత్సవ్ విజయవంతం కావాలని కాంక్షిస్తూ అమ్మవారిని దర్శించుకుని ఆశీస్సులు తీసుకున్నట్లు తెలిపారు. విజయవాడ సాంస్కృతిక వైభవం దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టడమే తమ లక్ష్యమని, కనకదుర్గమ్మ కటాక్షంతో ఈ ఉత్సవం అంగరంగ వైభవంగా జరుగుతుందనే నమ్మకం ఉందని తెలిపారు. అలాగే విజయవాడ సాంస్కృతిక విలువలను ప్రోత్సహించేలా, అన్ని వర్గాల ప్రజలు కలిసికట్టుగా పాల్గొని విజయవాడ ఉత్సవ్‌ను విజయవంతం చేయాలని ఎంపీ పిలుపునిచ్చారు.

## స్టేట్ జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ బాల్ బాడ్మింటన్ ఛాంపియన్షిప్ లో విజయం సాధించిన విద్యార్థులను అభినందించిన అధ్యాపకులు



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ సెప్టెంబర్ 19:** అనంతపురం జిల్లా బత్తలపల్లి మండలం రామాపురం గ్రామం లో జడ్పీ హై స్కూల్ నందు జరిగినఈ టోర్నమెంట్ నందు జిబిఆర్ జూనియర్ కళాశాల విద్యార్థులు B. ప్రసన్న భార్గవి ఈస్ట్ గోదావరి అసోసియేషన్ తరుపున తృతీయ స్థానాన్ని సాధించుటలో కీలక పాత్ర పోషించారు. వీరిని కళాశాల యాజమాన్యం అయిన కరెస్పాండంట్ T. ఆదిరెడ్డి(కొండబాబు),కళాశాల ప్రిన్సిపాల్ PRL స్వామి , డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ Dr. N. P అబ్బాయి రెడ్డి గారు కళాశాల ఫిజికల్ డైరెక్టర్లు MVV రామారెడ్డి మరియు K రాజు, T. విజయ్ బర్న, బోధన బోధనేతర సిబ్బంది అభినందించారు.